ఓం శ్రీ పరమాత్మనే నమః

సాయి శివహరి ఓం

# శ్రీ సాయి సుదర్శన గీత

## చతుర్దశ అధ్యాయము — గుణత్రయ విభాగ యోగము

(1) (16-11; డెబ్బైతొమ్మిదవ రోజు)

| | |
|---|---|
| 1. | కర్మము తప్పదు కానీ - ధర్మము తప్పకుసుమీ..నిందల్ వేయకు,<br>అవినీతి సేయకు - నీ అండన నేనుండెద నిజమిది నమ్ము. |
| 2. | సమాధి పలుకు - సర్వభారాలు మోతు శరణుగోర<br>సంకోచమేల శరణాగతి సేయ - సచ్చిదానందమూర్తి సాయిని నేను |

(2) (17-11; ఎనభైవ రోజు)

| | |
|---|---|
| 3. | తప్పులు చేసెదవేమి ఓ తనయుండ - నేనేమి నిను తక్కువ సేయలేదు<br>ఒప్పునన్ చెప్పితి నీతులే గాని - తప్పొప్పులన్ సరిచూచు సర్వాంతరవర్తినై. |
| 4. | కటకట పడనేటికీ - వలవల పోనేటికీ కపటము లేక కాంతువే - నా పదములన్ కాదనను ఏ నాడున్. |
| 5. | చిటపట పడవలదు నా అనుగ్రహ - ఆగ్రహ మేదైనన్ నీ మంచికే నుడివిన సూక్తులివి<br>నిన్ను పాలించు పరమాత్ముండనే - నే వసుధైక కుటుంబిని విశ్వనారాయణుండ...! |
| 6. | పాపులనైనన్ పరితాపుల నైనన్ - తప్పులు ఒప్పుగ సెప్పి, ఒప్పున మార్చుట నా కొప్పెన్ గదా<br>ఇందు నా తప్పేమున్నదో - నీ వలుగుట ఏలరా కన్నా ! |
| 7. | నను వదలుట మంచిది కాదన్నా - నీ ముందున్న.. నీ మదినందున్న నీ వచ్చట నిచ్చట నెచ్చట నున్న<br>నీ యోగక్షేమము కాంక్షించుటకు నేనున్న - నే వసుధైక కుటుంబిని, విశ్వనారాయణుండ...! |
| 8. | ధర్మో రక్షతి రక్షితః నీ ధర్మము తప్పకుండ ఉందువేని - నా ధర్మమునందే లోపము లేదు కనుగొంటే |
| 9. | నే నెత్తిన దశావతారంబులెన్నో నీకున్ తెలియునే గాని..దారికాయనెంచి అనేకానేక అనేకమైన చెప్పగలేను<br>నెన్నో రూపముల నెత్తితి మచ్చుకచెప్పెద నన్న మది నుంచుకుంటే...! |
| 10. | గురువులకు గురువునైన విశ్వాంతర గురువు - దయగల దేముండు ఆ దత్తావతారంబు నేను గాదె !<br>తన పదములన్ శ్రీపాదములన్ జేర్పు ముక్తి మార్గమిచ్చు ఆ శ్రీపాద శ్రీవల్లభుడన్ పరికించితివే నీవెనాడైనన్.! |
| 11. | దుష్ట గుణములను దునుమాడి - శిష్ట రక్షణ చేయగ వేదముల్ నిల్పి<br>సర్వ వేదాంగ వేదుడై వెలసిల్లిన - నరసింహ సరస్వతి నే గాదె? |
| 12. | రాజులకు రాజు రాజాధిరాజు - మాణిక్య మహావిభుండ మదికాంచినావా ఏనాడైనా? |

| | |
|---|---|
| | పరిచయములో మించి సూక్తుల - ఉపనిషత్తు వేదాంగ వేదముల వెరసి మంచి మాటలన్,<br>మించిన చేతలన్ - మీ ముందు నిల్చిన శ్రీ సాయి ప్రభుడ....! |
| 13. | అహో అర్భక నన్నింక ఏల గుర్తింప లేదు! గుర్తింపు లేదా? నే ననేక, అనేకానేక రూపముల్ ఒప్పుచున్ ఏక రూపినై నిర్గుణుండనై, ఆత్మనై, పరమాత్మనై ఈ అవనిలో అణువణువున్ అంతర్లీనమై, ప్రవహించు చున్న సాయి సర్వాంతర శక్తినై సముడనై ప్రతిజీవి యందున్ వర్తించుచుంటి హృదయాంతర వర్తినై - ఆ పత్రీపురీశుండ నీ సాయి నాధుండనే.....! |
| 14. | పరితపించుచున్న ఏ క్షణమ్ - పరమాత్మన్ చేరలేని మీ ఆత్మల అన్వేషించుచున్<br>పరమపదమైన దారిని చూపుచుంటి — పద, పద నీ పొద్దులు పడమట వాలకముందే...! |
| 15. | నీ వచ్చిన కార్యము సక్రమంగా నిర్వర్తించిన సవ్యముగా నాదరియందు ఈ సుద్దులు  నేల చెప్పెదను<br>ఈ పొద్దులు ముంచక వచ్చెనన్న - నా పదములు చేరవే నికనైన పుణ్యశీలుండవై మోక్షగామివై...! |
| 16. | మీకై తపించు మీ శ్రేయోభిలాషి - చెప్పిన సూక్తులివి, చిటుక్కున చేసుకు వచ్చితివేని<br>చిటికెల నీయనా నీకు సాయిరక్ష - నే వసుదైక కుటుంబిని, సాయినారాయణున్...! |
| 17. | పెద్దల మాటలు చద్దిమూటలే - మంచిదనుచు మరి మరి చెప్పి<br>చెప్పిన నీతుల్ చెప్పకుండ - చెప్పితినేమో నీకు ఎకసక్కమయ్యెనా...! |
| 18. | అరగించుకో లేవే, చెప్పితి నేను - నా మతిలేని భక్తునికిన్ నిక్కముగా నొక్కక్షణము, యోచన చేయుము స్ఫూర్తితో — వసుదైక కుటుంబిని నే శ్రీ సాయినాథుండ...! |
| 19. | నా అనుంగు బిడ్డంచు చిటికెన వేలొదల లేక - చివరి క్షణము వరకున్, చిటిపొటి మాటలు చెప్పితి<br>నీ చిక్కుల్ దీర్చన్, నీ వ్యధలన్ బాపుకొని అనవరతమున్ హరి నామ స్మరణ చేయ తరించి పోదువే...! |
| 20. | చేయి విడిచి పోయిన చిన్న బిడ్డలకై నే తపించుచు - ఏనాటి నుండో ఈనాటి వరకున్<br>నీ కెంతల్ చెప్పిన అర్ధము గాదె - వింత మడిసివై నిలబడెద వేల...! |
| 21. | కాలుడు రాకముందే నీ కర్మము తీర్చుకొని - నే చెప్పిన ధర్మము తప్పకుండా చరింతువేని<br>తరించి పోదువు - వైతరణిన్ దాటించ నా కరము అందించితి...! |
| 22. | పద, పద కాలుడు వచ్చు పొద్దు అయ్యె - ఈ సుద్దులు మింగుడు పడవింక<br>గట్టిగ పట్టు, పట్టుబట్టి ఓ పట్టు - సాయిని చేరు నందాక...! |
| 23. | చరించు ధర్మంబనుచు - నా పాదముల చెంత పట్టు బట్టు<br>పట్టిన నాడే నిశ్చింత చింత వీడు - నే వసుదైక కుటుంబిని... నే సాయినారాయణుండ...! |
| 24. | నీ స్ఫూర్తి, నా మూర్తి, నీ శ్రుతి, సాయిసంస్కృతికి - ఆలవాలమై నిలయగ అదికాదే విశ్వాలయము<br>ఆనాడె గురువులకు గురువు సద్గురుండనై - విశ్వజనకుడైన సాయి విభుడన్ జేరి అర్హుండగుదువో ? |
| 25. | అవనంత నా చూపు, పరికించు నది దోచు మనిషి, మనిషికి సాయిరూపుండ దోచు..అవనంత నేనే, ఆకాశమున నేనే, అంభోనిధి నేనే, జలమునన్, అగ్నినిన్, మనిషినిన్, మనసునన్, |

| | |
|---|---|
| | విశ్వాంతరాళంబు వ్యాపించు - విశ్వమే విశ్వనారాయణుండై తోచెను...! |
| 26. | ఆనందమే బ్రహ్మ ఆనాడే అనిపించు - అహం బ్రహ్మాస్మి అన సూక్తినే విడనాడు అవనంత బ్రహ్మమే<br>అది ఆనంద రూపమే కన్నావా వినిపించు - వినిపించ విశ్వాంతరాళమై నర్తించు చుంటి...! |
| 27. | విశ్వ సంగీతాలు పలికించ లేదా - దిక్కులను నేను, దిక్పాలకుడను నేను, పాలకుడ నేను,<br>పాలితుడ నేను, పరమాత్మను నేను, పాలనలో నేను, జలములో నేను, మరి మరి చెప్పిన ననుగనలేక కళ్ళు<br>మూసితివేని నీ కర్మ కొదిలేయ...! |
| 28. | ఇది సాయిగీత, నా చివరి మాటఇది - నీకై తపించ నే ఉండబోవు<br>నన్ను జేరు నాటికీ ఇది చివరి మాట - వసుధైక కుటుంబిని నే శ్రీ సాయినారాయణుండ...! |

*(3) (18-11; ఎనభైఒకటవ రోజు)*

| | |
|---|---|
| 29. | ప్రొద్దు పుచ్చెద వేలకో - సద్దున్ మణిగె, నీవు పోవు ప్రొద్దుల్ వచ్చెన్<br>సమ, సమస్త ప్రాణుల్ తమ తమ నెలవులకున్ - చేరెడి ప్రొద్దున్, ప్రొద్దుల్ వచ్చెన్...! |
| 30. | నా సుద్దులన్ వినలేవు - నీ జీవిత ప్రొద్దుల్ గ్రుంకక వచ్చునే...! నీవింక గమ్యము నెపుడు జెరనేర్తువు ? |
| 31. | నే పగిదిన్ ఇంకెన్ని పుట్టుకల్ పుట్టి - ప్రొద్దులపై ప్రొద్దులు గ్రుంకుచు నుండవే..నా సన్నిధి కెపుడు వత్తువు.<br>అన్నా! నీ నిజమైన గూడు నా పదముల్ తోడు చేరు తుది గమ్యము నిజమిది నమ్ము...! |
| 32. | గూడున్ లేదని విలపించకు - భగవంతుడు నీ తోడుండగ - నీ కేల, ఈ భంగపాటు..నీ బాధలన్ మరచి<br>బధిరత్వము విడిచి - కడచిన దినములకున్ వగువక ..కనబోయెడి దినములై వెరవక నీ కన్నులన్ కమలాక్షున్<br>వెదికి తరించు ..ఇదే శుభ శుభోదయ ప్రొద్దుల్ సుమా ? |
| 33. | భగవంతుడు కన నీ కన్నుల ముందర - లేడందువా! నీ కన్నుల కన్పించెడి సద్గురువు నమ్ము:<br>దైవము జేర్చున్ విష్ణుపద సన్నిధి జేర్చ - సహాయుడై నిలుచు ప్రత్యక్షదైవము సద్గురువే సుమా...! |
| 34. | మహావిష్ణు పద సన్నిధి చేరగ - నీ మదిన్, మదించు ముందు<br>పాలన తోడెట్టిన, పెరుగొచ్చును నా పెరుగున్ చిల్కినంగదె - నవనీతము నీకున్ దోచున్ ! |
| 35. | పాలన్ వెన్న లేదని - పరిశ్రమ సేయకుండ అన నీకు చెల్లునా<br>పరమపదము జేర మరియొక పరి నీ మనమును సరిజూసి సద్గుణంబుల్ నింపుము...! |
| 36. | సత్యం నిత్యం చెప్పుము - తపస్సునన్ తనువు ధన్యము చేయుము సల్పుము బ్రహ్మచర్యము..చూపుము లోచూపు<br>ఈ నాలుగు గుణముల్ నరుడా నీకు కల్గిన నాడే నారాయణుని పొందునందంగలవు...! |
| 37. | సమదృష్టి లేని నాడున్ కల్గదు సుమా! ఆత్మ సాక్షాత్కారం సంయోగము పాటించని వాడు త్యాగిన్ కాడు -<br>త్యాగత్వము లేనివాడు యోగిన్ కాడు యోగిన్ కాలేని వాడికి సమదృష్టేల కల్గున్ ? |
| 38. | ఆత్మ సాక్షాత్కారం కోరిన వాడికి - ఈ నాలుగు గుణముల సంయోగము<br>పాటించనిదే సరసిజనాభుడి సన్నిధి నెవ్వడు చేరనేర్తు...! |

| | |
|---|---|
| 39. | మన తనువున్ తేరున్ గాగ ఆత్మ దాని చోదకుండు బుద్ధి సారథిగా ఇంద్రియంబుల్ పడుచు గుర్రాలై పరిగెత్త నేర్చునే. |
| 40. | ఇంద్రియ విషయోప భోగముల్ జీవిత దారులే ! ఇది గ్రహించు శక్తిన్ లేక చంచల మనస్కుడవైయ్యే వేటికి ?<br>ఈ వాంఛా లోలతల్, ఇంద్రియ స్వాధీనతల్ లేని — వారు జీవిత సరిగమ్యమున్ పొందగ లేరే....! |
| 41. | నిశ్చల మనస్కుండవై జితేంద్రియుడవై విలసిల్లిన నాడె విష్ణుకైవల్యపదము నీకు స్వయముగ నిచ్చున్ తమ తమ<br>వైభవముల్ మరిచి.. తమ, తమ విధుల్ ఫలాపేక్ష రహితంబుగా - నిర్వహించిన నాడే నీ జీవితమ్ములు<br>మనోరంజితంబులై విష్ణుపద సంహిత సంయమ మందగలదు...! |
| 42. | అశాశ్వతమైన జీవితాల తల్లడిల్ల నేర్తురే ! - తృటి కాలపు మెరుపున్ గని<br>అదె జీవితమంచు హయములై - రయంబున ఆ పరుగులేటికిన్...! |
| 43. | ఆత్మ సాక్షాత్కారం అందలేవు అసత్తునన్ అభిమాన వైరాగ్య రాహిత్యం నొంద రాణించెదవు శ్రీ రంగని జేరుము! |
| 44. | నీరజనాభున్ జేర నీ రజోగుణంబుల్ రహదారిన్ జేర్చలేవు - సత్వగుణ సంయోగివైన<br>సచ్చిదానంద మూర్తిన్ అంది లయించ గలవు...! |
| 45. | కుక్క తోక బట్టి గోదారి నీద అఖండమైన నీ తెల్వి గన నే తెల్లబోదునా? గొర్రె తోకై ఎదగని నీ జ్ఞానమును<br>గని - తలవంపులు కల్గెనే నాకు? కోతులకున్ కోరి కైవల్యమున్ నిత్తు నంటి నే నెత్తిన చేతులు పెట్టుకొందునే..! |
| 46. | అసత్తు అన్న తెలియని నీ అజ్ఞానము - అది సత్తె సత్తు అంచు నొక్కి పలికెడి నీ సత్యవాక్యము గని ఫక్కున<br>నవ్వకుందునా.! ఇంతటి మూఢమతివైన నా ముద్దుల కన్నా ! నీ మతిని నేనీనాడు మరి మరి వింతగ కన్న...! |
| 47. | సకల సద్గుణంబుల్ కని, నా బంగారు ఖని - సమయోచిత సద్గుణ సంపూర్ణ మూర్తివై నీ వెప్పుడు అలరారెదవో!<br>ఆ నాడే నాకు పూర్ణిమ నీ అజ్ఞాన చీకటి తెరల్ చీల్చుకొని వచ్చు పూర్ణ చంద్రుడై...! |
| 48. | జగతికి పూర్ణిమ వెల్గుల్ సంపూర్ణ మూర్తులై - వెలగంగ నేర్తురే! మీ దివ్య విజ్ఞాన జ్యోతుల్<br>మింటిన్ మంటిన్ వెల్గించ వెలయంగ - ఇక నీ వేదాంత రహదారు లేటికిన్? |
| 49. | సుఖ దుఃఖ విషయోప భోగముల్ - సమతన్ నొకపరి కనుగొన్న నాడె<br>సచ్చరిత్రుడవై సద్గురువున్ శ్రీ హరిన్ - చేరగ నేర్చెదవే స్థితప్రజ్ఞుడవై...! |
| 50. | నీ గాఢపు మమతల్ కట్టింపెట్టు గాటన్.. రజ, తమో గుణముల్ వీడి ఏ పూటన్, ఏ గూటిన్,<br>నే భవంతుల సాధనంబులన్, కాంచన సౌధాగ్ర మణిమయ హర్మ్యములన్, చెట్లున్, పుట్టన్, తలదాచుకొనంగ<br>నీడ నిచ్చు, తావంచు తర, తమ భేదముల్ లేక తమోగుణముల్ — విడిచిన నాడె గుణములకు గుణమౌ వెల్గిన<br>నిన్నుకన వెల్గింతును జ్ఞాన జ్యోతిని నీవు అఖండ జ్యోతిన్ చేరన్...! |
| 51. | లోభము మోహము రాగద్వేషముల్ - నొక పరిధిన్ గట్టిగ గుంటన్ తవ్వి కప్పెట్టి<br>నీ జ్ఞానపు జ్యోతి గంట గణ, గణ మ్రోగించు - జేగంటన్ జేరన్ గంటల్ ప్రొద్దులు పుచ్చకు.....! |
| 52. | అయ్యో నీ పొద్దుల్ వాలె లేరా, ఈ సుద్దుల్ ఇక నేరికి నేర్పుదు, చేరుమా నను సద్దున్ చేయక తరించగన్...! |
| 53. | అండము నుండి మొదలిడి, నీ కర్దమపునంచు - పిండము నాటినుండి నీ పిండము పెట్టునంత దాక<br>చెప్పిననీతుల్ చెప్పక వేదవేదాంగోపనిషత్తుల సారమున్ - నీకు ఉగ్గున రంగరించిపోసితిని కదరా....! |

| | |
|---|---|
| 54. | రంగని చేరని ఈ శ్రీరంగ నీతుల్ సాయిగీతల్ వినంగలేని నీవు శిశువు కాదు... నీవు పశువే అవుదువు...! |
| 55. | చేతికి చిక్కిన చిలక పిల్లకున్ చెప్పిన మాట విన రామ, శ్రీరామ తారక మంత్రం చెవులు తరించ చెప్ప నవురా !<br>నీకు ముదిమిన్ - వచ్చు ననుచు మిత్తిన్ నిను మింగుననుచు, కాలము కబళించుననుచు, నిను కమలాక్షున్<br>జేర్చన్.! కడపటదాక నా పలుకులు నిను ఏ మాత్రము మార్చవేటికిన్? |
| 56. | పల్కవు గదా శ్రీరామ నామ సుధారస - పాన సుధాపయోక్తి ఓలలాడవే...!<br>నీ ప్రారబ్ధమేమో ప్రాణముల్ - పోవునందాకన్ నంటంగలేవే? |
| 57. | స్తోత్రముల్, మంత్రజప అనుష్టానముల్ నా సాయం శక్తుల రంగరించి నవవిధ భక్తి మార్గముల్ పోసితి నవురా,<br>నీ నోటిలో, ఉగ్గుం పాలంచు ఊసితివే గాని బయటపడ ఒగ్గున్ పుక్కిట నేనాడైనా పట్టినావటరా..?<br>చిలక పిల్లవు కాదు నువ్వు గుడ్లగూబవే...! |
| 58. | ఖరమున కేల వేదాంగ విధుల్.? శునకంబు కేల స్వర్ణ కిరీటంబు..? సూకరంబుపై పన్నీటి ధారలు..<br>ఖడ్గ మృగము కన్నా బుద్ధుల్ చెప్పంగ వ్యర్థము కావేమో...! అన్నన్న నీదొక నరజన్మనా అని వాపోవుచుంటి...! |
| 59. | ఏ చరిత్రల్ నిను మార్చంగ లేవు ఏ గీతన్, నీ గీతన్ దునుమాడ లేవు నీ మనసు కంటిన మురికిన్ ఏ గంగన్<br>కడగంగ లేదు నీ జన్మం తరించు మార్గము జనకుండనై చెప్పినందుకే ముజ్జగముల కార్యముల్ మున్ముందు నే<br>మోసు భారముల్ వ్యర్థంబాయె నిప్పటికే...! |
| 60. | వ్యర్థుండవై నీవు బ్రోవ నాకేటికి పో ! చేటు కాలము వచ్చెన్ - నీ చోటేదో ఆ కాలుడు వచ్చి చెప్పన్.....! |
| 61. | మంత్రముల చెప్పితి: మంత్రమన,అర్థంబేమన - మరి నవ్వక మది ఏడ్చుదునే ! మంత్రమన, 'మ' అన మనసు<br>మథించు 'త' అన తరించు జప, తపముల్ సేతువు అని చెప్ప జపమన తెలియని నీ మూర్ఖతన్ కని.. విని<br>చెప్పుదు మరొక్క మారు, అవలోకించుమా...! |
| 62. | 'జ' అన జన్మ దుఃఖ దురితముల్ మాన్పి దుచ్చరిత్ర విచ్ఛేదనల్ జేసి 'ప' అన పరమ పావన మూర్తి పాదముల<br>పథమున్ చేర్చున్ మొదటికి వచ్చిన నీ జ్ఞానము నా నోర్పున్ పరీక్షింప పరిరక్షకుండైన నే వేసారితిన్:<br>మంత్రముల్, తంత్రముల్ నీ కేటికిన్...! |
| 63. | తుదిసారం నేను చెప్ప చెప్పన్ గీతోపదేశమల్ చెప్పినన్ కలినోపషత్తుల్ నీ కంఠమున్ పల్కంగ లేవు, తారక<br>మంత్రంబైన చెప్పంగలేని వ్యర్థుడా! నీ కేదిరా భవజలధిన్ దాట తరుణోపాయంబు...! |
| 64. | విలపించు టేటికిన్ సులభ మార్గంబు చెప్పెదు నీ కర్దమవు రీతి అరటి పండు వలచి నీ కర్థంబగు రీతుల<br>తాపంబు హరించు తపస్సునన్ నువు తరించ నేర్తువు గాని హరించు కాలము నిన్ను హరించగ వచ్చున్...! |
| 65. | ఈ లోపలన్ మానస మందు నన్ను నమ్మి కరములన్ జోడించి సర్వస్వ శరణాగతి యన - ఒక్క నమస్కారం చాలున్! |
| 66. | తృటియైనన్ సంతృప్తుడనై నీ కరమున్ మరియొక కరమున జేర్చినటుల నీ పదమున్ పరమ పదమున్<br>జేర్పింతు తరుణించ సులభోపాయంబు, - దాటు వైతరణిన్ మరి మరీ నర్దించి చెప్పితిన్...! |

(4) (19-11; ఎనభైరెండవ రోజు)

| | |
|---|---|
| 67. | గుణము లెన్నిన్ కలిగినన్ - గుణములకు గుణంబులైన గుణరూపుండు మించిన దున్నదే?<br>రమించన్ రమాపతిన్ - క్షమించున్, సద్గతి నిచ్చున్...! |
| 68. | సద్గుణ సంపదలకు మించిన - సుసంపన్నుడు ఆ సుదర్శనున్ జేరుటన్ సద్గతి గాదే? పురుషార్ధము లెన్ని నేర్చినన్ పురుషోత్తముని కన్న యెన్న ఉన్నన్ మిన్న...! |
| 69. | ఏటికి మాటి మాటికి, నీ చీకటి జన్మల లెత్త నేటికి? పురుషార్థ, కామ, మోక్షముల్ కన్నన్, ఆ భగవంతున్ - పునర్జన్మలన్ లేకుండగ లయించగ మిన్న...! |
| 70. | నీతుల్ ఎన్ని చెప్పిన నాతుల్ కంటబడ మాయపు తెరలున్ సంసారమున్ నంటం గట్టుకొని కాములౌదురు గదా!<br>మీ మానవుల్ అవుదురా ఏనాటికిన్ మోక్షగాముల్...! |
| 71. | రజ, సత్వ, తమో గుణముల్ అధిగమించగన్ నారాయణ నామస్మరణం నాల్కన్ నాడినన్ చాలుం గదే....! |
| 72. | నానా రకముల్, నానా మార్గముల్, మతుల్ పోవన్ యతుల విషయ వివిధ వేషధారులై.. నాటక రంగంబునన్ నటించు నర్తకులై, నానావిధ దోషంబుల్ చేయుదురేల? నారాయణున్ జేరబోరు, సరికదా నరకం అందంగలరేమో? |
| 73. | ఆ అరవింద దళాయతాక్షుని పాదారవిందముల్ - పట్టంగన్, కందళిత దళ దళాసనుండ కనువిప్పి కైవల్య పదమున్ చేర్చున్, కరములన్ జోడించి కనులర మూతన్ భక్తిన్ ధ్యానించినన్, భక్తవత్సలుడు బ్రోచున్...! |
| 74. | ధ్యానమున నిల్పుము పద్మాసుసినిన్, పడంగరాని పాట్లేల పడెదవో?<br>పరధ్యాసలన్ పడి, పతితుడ వౌదువే, నిప్పుదిగి నన్ ఈ పరుగులు నేటికి? |
| 75. | మనసా ! పదిలము పదిలము ! పది దారులన్ పడకు, అడుగడుగునన్ గోతుల్, నీ నాతుల్ మరి<br>పది జన్మల - పునర్జన్మల కారణంబులౌ పాప కర్మలన్ చేయించు, పడి ఆ గోతులన్ పైకి గనలేక, పదె పదె - అడుగు అడుగునన్, నట్టడుగునన్ పడిపోదురు? |
| 76. | చిట్టడుగు నీళ్ళైనన్ దక్కునా, నీ పాపపు చింతనల - చిక్కిడి బ్రతుకులపై ఏ పంచితమున్ చల్లినన్ పవిత్ర మవుదురే! నీ కామనల్ కామితంబు కాంతల్ నరక సంయుతములై మిము సేయంగ లేవు మోక్షగాములన్...! |
| 77. | క్షణ క్షణమున్ క్షీణించు ఆయువుల్ - క్షణికమౌ బ్రతుకునన్ మోక్షాపేక్ష లేక<br>కక్షల్ కార్పణ్యముల్, ఏ జీవిత పాపపు సంకెళ్ళై - పరంధామున్, జేరగనీక పట్టి లాగు పాశంబులై....! |
| 78. | బ్రతుకున్ హారతి కప్పురంబై వెల్గించగన్, మీ కర్మ చింతనల్ కరిగించమంచు కన్నీళ్ళన్<br>కరములన్ మోడ్చి అర్పణ చేసినన్, వ్యర్థంబౌ - మీ జీవితాలకున్, అర్థంబు కల్పింతు, అర్థంబవునా...! |
| 79. | వ్యర్థంబుగా నర్థంబులేని పూజలు ఎన్ని చేసినన్ వ్యర్థంబే గాని కాలం కలిసి వచ్చునా ! అర్థంబు తెలియక అనర్థంబుల్ నెత్తికి చేతులు తెచ్చుకొంటివే ! అర్థంబు గాదనుచున్ అరమోడ్చిన కనులన్ కైమోర్చన్...<br>ఆ పదార్చనల్ అర్థించ నే నర్పించెదన్ నీకు నివాళుల్, నీరాజనముల్...! |

| | |
|---|---|
| 80. | చీకటి బజారులంబడి దారిన్ తెలియని మదాంధులై - మదోన్మత్త ప్రేలాపనల్ మీ నిచ్చం వచ్చిన రీతి<br>లక్ష్యం బెరుగక, అలక్ష్యులై ముంచుక వచ్చు మిత్తిన్ గని "ఆలో లక్ష్మణా" అని అల్లాడినన్<br>ఆలోచించుమా, దేవుడు నిను రక్షించ రాగలడో? |
| 81. | కనుకన్ ఆ లక్ష్మీపతి పదసందోహముల్ - నీ లక్ష్యము గాగ రక్షింపన్ రాడ, లక్ష్యభక్ష్యముల్<br>తిన్న తృప్తికన్న ఆ లక్ష్మీపతిన్ - అరక్షణము తల్చిన చాలునే బ్రతుకు మిన్న...! |
| 82. | అహరహరము హరహర యను - హరిహరి యను బ్రతుకు హరియున్ జేర్చు<br>పదపద నీ పద సందోహముల్ - ఆ పరమేశ్వరున్ జేర్చ దివ్య పదమందున్...! |
| 83. | చేతికి చేతులు కలిపి కైమోడ్చినన్ - ఆత్మన్ అంతరాత్మన్ కలప నర్థించినన్<br>మోక్ష కైవల్యమిత్తు, పరమాత్మను కలిపింతు - పాలన్ కలిసిన వెన్నవలె, కలిపి లయింతున్...! |

(5) (20-11; ఎనభైమూడవ రోజు)

| | |
|---|---|
| 84. | సమస్త భూతములన్ - నాదగు ప్రకృతి గర్భమునన్ ఉద్భవించు<br>సమస్త భూతములన్ తల్లీనతన్ స్థాపింతు - నా జడ చేతనా సంయోగంబునన్...! |
| 85. | ప్రకృతి మాతయౌ - తన గర్భమునన్, సమస్త ప్రాణులన్ ఉద్భవింపగన్<br>బీజమునకు కర్తనై - తండ్రినై నడిపించితి జగత్...! |
| 86. | త్రిగుణములన్ పుట్టిరి మానవుల్ - త్రివిధముల్ త్రివిధ గుణముల్<br>నానా గుణ గణముల్ ఉద్భవింతురే - వారి వారి ప్రారబ్ధాను సారంబులన్...! |
| 87. | సాత్వికతన్ అలరారు వారు సుఖములన్ దాగి తేరి జ్ఞానమున్ అంట సాత్వికతబుద్ధిన్ సత్వమూర్తియై నిలుచున్.! |
| 88. | రజోగుణంబులన్ వెలయువారు కష్టములకు కుంగుచు, సుఖములకు పొంగుచు, మానవబుద్ధిన్ మెలగు<br>సర్వజగంబులన్ ముప్పాతిక నుందురే - రజోగుణములన్ మానవాగ్రణి కంటే...! |
| 89. | తమోగుణులు తనదగు తప్పుడు పనులన్ గాక బాధ్యులు తమచుట్టు వారనుచు<br>తర, తమ భేదము లెంచక తమ రాక్షస కృత్యముల అకృత్యముల్ చేతురు..<br>అవతలివారి నెందరినో అకటా ! ఈ రాక్షస గుణుల్ నేడున్ నాడున్ నెవరోర్తురో...! |
| 90. | ప్రారబ్ధముల్ కర్మ ఫలముల్ - పూర్వ పుణ్య ఫలముల్ వారి వారి సుకృతి నొందగ<br>పొందెదరు వారనేకులనేక ఈ - గుణముల్ విధి కర్మాను సాగరంబుగన్...! |
| 91. | సాత్విక గుణములన్ -నొప్పారెడి వారు తా దిగవంతుడవుచు తనదగు స్వభావంబునన్ అంద<br>సత్యలోకాల పొంద దివ్య మార్గుడై చనుదెంచున్...! |
| 92. | రజో గుణాగ్రణి - నిజ భావము చేతన్ చచ్చునందాక కుడితిన పడ్డ ఎలుక పగిది చచ్చుచున్..<br>మానవ యోనులన్ మరి, మరి జన్మలెత్తన్ చచ్చి పుట్టునే...! |
| 93. | తమో గుణాగ్రణి చచ్చుచున్ తన అహంకారం జంపగలేడు |

| | |
|---|---|
| | చచ్చి పుట్టున్, నీచ యోనులన్ - పుట్టినన్ మరి చచ్చుటకే పుణ్యగతుల్ అందగలేరు...! |
| 94. | పుడమిన్ పుట్టిన ప్రతి ప్రాణిన్ - పూర్వ ప్రారబ్దమున్ కర్మ సంచితముల్<br>సుకృత యోగముల్ సంభవమౌను - జన్మాంతరముల్ ఫలమై ఫలితంబిచ్చు...! |
| 95. | గుణులకు గుణమణియైన - సద్గుణ మణి తనదగు సత్ ప్రవర్తనల, సమయోచిత ధర్మంబుల స్థిరమతియై - సుస్థిరతన్ ఆశ్రిత మందారున్ పదములందె...! |
| 96. | తన మతిని నిలిపి స్థిత ప్రజ్ఞుడై స్థిమితంబునన్ బ్రతికి అంత్యము నందున్ తన నిజ గుణముల సరళిన్ తెలప<br>మరలిరాని పరమాత్మ తత్వమునన్ ఎగిరిన లోకంబుల లోక లోకాల జనకుడౌ<br>ఆ పూజ్య పాదార విందముల లయించు మరలిరాని పరంధామంబునన్...! |
| 97. | కోటికి నూటికి ఒక్కరు - నూటికి మేటి నొక్కరు మేటికి సాటి ఏ ఒక్కడో? సాటి వాడు నా బోటిగాగ...! |
| 98. | జన్మలకెల్ల జన్మ అతనిదే సుమా ! - మంచి మరువంబు కొమ్మగా రవళించి<br>సువాసనల్ వెదజల్లుచు తాపోవుందాక - తన నిజ సౌరభముల్, తన వెంటరాగ<br>పరమేశున్ అందక పోగన్ పొందగ ఆ పరిమళమున్ - ఆ పరమేశుడే పరవశించెన్ గాదే...! |
| 99. | కర్మము ధర్మంబులనుచున్ పదేపదే చెప్పిన పది మాటల పడి నవ్వుదువు చమత్కార చురకలంటన్!<br>సూదిన్ కాల్చి నీ నోటన్ పెట్టిన చుర్రు మనంగన్ - బ్రింగెదవేమో! మిరపకాయ బజ్జీలంచున్...! |
| 100. | వేదమున్ చెప్పిన చేదాయె యంచు - తత్వముల్ అరయ మన్న అరగవటంచున్..కర్మముల్ నెరపమన్న అనర్థమనుచున్ - కర్మముల్ చేయమన్న అది యొక ఖర్మంచున్ శిరమున్ మొత్తుకున్న నీ తిమ్మిరి అణంచ - నీ తిక్క బ్రతుకుల్ సరిదిద్దన్ ఎత్తంగ మరొక తిక్క రూపమున్, గుక్కల్ తిప్పగ ఈ లెక్కన చెప్పిన గీతార్థముల్ చెప్పక చెప్పితి పురాణ పుక్కిట కథల్...! |
| 101. | ఏ రీతిన్ ఏ రెండు ముక్కలో - నీ కర్దము గాక చత్తువాయంచు<br>చచ్చిన చావు చచ్చిచచ్చి మరి పుట్టి చచ్చినన్ అందెదవు ఏ త్రిశంకు స్వర్గమో...! |
| 102. | మింటికి మంటికిన్ గాక - నడి మధ్యన్ వేలాడుతున్ ఈ నాటిదా నీ మానవ అహంకారముల్..<br>ఈ విశ్వ విభునకున్ తెలియని గుణములున్నవే..? |
| 103. | అల ఆ మహర్షి, మహా తపస్వి - నాడే విశ్వామిత్రుడే తన తపమునన్ పండినన్<br>అహంకారము వీడగలేక నట్టిట అల్లాడెనే ! నరుడా! అహంకారం నిన్ నట్టేట ముంచక మానునే...! |
| 104. | రాజర్షివని సంబోధించిననే తోక తొక్కిన త్రాచుపాముం పగిది<br>బుస్సు బుస్సున విషంబు క్రక్కు కాలనాగమై - ఆ వశిష్ఠున్ కాటు వేయంబోయే...! |
| 105. | కాలగతిన్ కాంచ ఆ కమలాకాంతుడు లేడే! బ్రహ్మర్షి తన దగు కోపావేశంబున జంపినన్<br>తనడను వారలేరి బ్రహ్మర్షిన్ తలుపుకు రాగా - ఆ తలపునే నిలిచెన్ ఆ వశిష్ఠ మహర్షికిన్...! |
| 106. | పరమేశు ఆజ్ఞలేక - చీమైనన్ నొందునే అసువులన్ ! ఆ పరంధామున్ భక్తుండైన —<br>ఆ మహర్షి చచ్చునే ! వీడి అహంకారపు కూతలకున్, చేతలకున్...! |

| | |
|---|---|
| 107. | చంపెద నన్న, చచ్చెద నన్న — చంపెడు, చచ్చెడి వారలు ఎవరు<br>ఎవరు, ఎవరు, ఎవరి చేతిలో - ఎవరు లేరు కాలమున్ శాసించగ...! |
| 108. | కమలాకాంతుడే జగమంతన్ నిండ - తన అక్షుల నిండా కాంచున్ సర్వ ప్రాణులన్...! |
| 109. | స్థితమతుడైన బ్రహ్మర్షి - స్థితమతుడే గనక స్థిరతన్ పలికె...! నీ దగు తనువున్ రాజ రక్తము నిండి ఉండెన్ —<br>తపింప చేయుము నీ తపమున ఉగ్రమూర్తివై నీ తనువున్...! |
| 110. | అహంకార మడుగంటగన్ - తపోగ్ని జ్వాలల తనువున్ తరింప జేసుకొన్న నాడే పిల్చె,<br>'బ్రహ్మర్షి'అని మహా తపస్సంపన తపోధనున్...! |
| 111. | నాడా తపసున పండినన్ - ఆ తపోధనుడైన ఆ విశ్వామిత్రుండకే<br>అహంకారము అణంచగా సాధ్యము - కాలేదెన్నినాళ్ళకో...! |
| 112. | ఆ అహంకారియై చేసిన తపో ఫలముల్ - నానా రూపముల్ సృష్టిన్ చేసినన్<br>విశ్వానికి మిత్రుడై నిలిచే - ఆ విశ్వామిత్రుడు తపో సన్నిధుడవుటన్...! |
| 113. | నీకున్ కడు తప ఫలమున్నదా! జన్మ జన్మల పుణ్య ఫలం నీ వెనుక మూటలు గట్టుకొంటివా?<br>ముందిటి కొచ్చి చెప్పు - మున్ ముందిట జన్మల స్వర్గము అందుటకైనన్ అడుగిడ నేర్తువా? |
| 114. | నీ చేతన్ ఏమి లేకున్నన్ - మూతికి మీసమున్నదంచున్<br>గర్వంబుగా ఆనాటి ఋషుల్ చెప్పుకొనంగ - గడ్డముల్ మీసముల్ ఏకము చేసి పెంచిరే...! |
| 115. | మెలివేయన్ అవి గూడ లేవు - నీ కేటికి ఇంత పొగరుబోతు మాటల్...చేతల్...! |

(6) (21-11; ఎనభైనాలుగవ రోజు)

| | |
|---|---|
| 116. | తత్వము, వంటబట్టని తత్వమని నీ - తత్వము తెలిసి చెప్పని తత్వము నాది. తప్పుడు పనులం చేయుచు -<br>తత్వము చెప్పలేదంచున్ ఏడ్చెడి — నీ తత్వము మారునా... నే తత్వము చెప్పన్...! |
| 117. | చెప్పిన తత్వము చెప్పక చెప్పితి - తత్వ తత్వాంతర రహస్యములన్ తరచిన్ చూడగలేని ఓ తత్వాంతికుడా! -<br>తరుముకు వచ్చి, నే చెప్పిన తత్త్వం తర్కించితివి గాని తన్మయుడవై తత్త్వం వింటివే...! |
| 118. | నీ తత్వము నీకు తెలియదు, పర తత్వంబేల నీకు.. పామరుడివిగా.!<br>బ్రతుకుం పో మడి దున్నుక, ఆ మహిషమైన చెప్పున్ మరిన్ని తంత్రములన్...! |
| 119. | పంచ తంత్రంబు పగిదిన్ - పంచ తత్వంబులకున్ నీ పంచేంద్రియములకున్ పంచితి రసవత్తర కళ గుళికలు<br>చేసి - పంచరత్నము లంచున్ గుర్తించక నేర్వక పరమాన్నపు రుచులు లేవని పరి ఉంచితివే...! |
| 120. | పంచ భోజ్యముల్ రుచ్యము లంచు - నంచుక తిందువు పరులకు పంచకుండగన్<br>పంచతత్వముల్ నీకు వంటం బట్టవు - విష ఔషధమంచున్ గ్రక్కున ఉమ్మితిరే తిండి పోతులై...! |
| 121. | తత్వముల్ తరచి చూడగన్ - వెరచిన నినుగని నే వెక్కిరించినా...<br>తన్నుక జచ్చెడి మీకేల - తత్వముల్, సంప్రోక్షణ చేయనా ఆవు పంచితముల్...! |

| | |
|---|---|
| 122. | ప్రోక్షించినన్ సంప్రోక్షణ కాని బ్రతుకుల్ - తరచి తరచి చూచినన్ తగలవే ఏ సద్గుణములున్<br>నరుడా నీ వధికుండనుచు, బ్రతుకు నాల్గు నాళ్లలో - నారాయణున్ దలవక అహంకరింతువే...! |
| 123. | నాకై నేను దివిన్ వీడి - భువికిన్ దిగివచ్చి, నీ అజ్ఞానమున్ అంతర్థితము చేయ<br>యాచించితిన్ నిలిచి "రారే భక్తుల్ పదములు పట్ట మోక్షం బిత్తునంచు" ...! |
| 124. | నే నారాయణున్, నీ పగిది అహంకరించినన్ ..నరుడా నీ వెటు పోదువో? తత్వములు నరయగ లేవు,<br>పరతత్వము తెలియగ లేవు, బ్రహ్మత్వం నంద - ఆశల్ పడినన్, ఆ నింగికి నిచ్చెనల్ వేయుటే సుమా.! |
| 125. | తుదిన్, మొదలున్ తెలియగ లేని - మీ బ్రతుకుల్ బ్రహ్మత్వము నొంద<br>ఏ అర్హత ఉన్నదే? తెలియునా - ఊరికి తూర్పు పడమరలు....! |
| 126. | కనుకన్ తత్వము వదులు వెరచినన్ తలచినన్ నీ తలకవి సరిపడు తత్వముల్<br>కానేరవు తక్కువ గాదు, నీ తత్వం అరసితి నంచున్ అలుగక నా అడుగుల్ పట్టు...! |
| 127. | "హే ద్వారకాలయా! భక్త హృదయ నివాసి" నంచున్..హృదయంబు నుండి నా అడుగులకున్ మడుగులొత్త<br>నేర్వన్! అడుగడుగు శరణం బడిగినన్ చాలదే... కడదేర్తు బ్రతుకులన్...! |
| 128. | మీ ముంగిట కొచ్చి సిరులన్ పంచ - శిరిడీనన్ నిల్చిన శ్రీకృష్ణ పరమాత్మనై<br>మదిన్ నను నెరనమ్మితిరేని ఇహపరంబున్ - మధుర వనంబు సేతు దుఃఖ జలధిన్ దాటింతునే ...! |
| 129. | నమ్మగ లేవు, నే ఎదుట నిలిచి చెప్పినన్ - నారాయణుడన్న నాలుగు చేతుల్<br>శంఖు చక్రముల్, కనక కిరీటముల్ ఎక్కన్ - గరుత్మంతుడున్ లేడంచున్, కాదంచున్ చూతువే...! |
| 130. | నే దారిద్ర్య నారాయణుల బ్రోచుటకై - దయన్ దుఃఖార్తులకు పంచుటకై<br>శరణన్న వారిన్ మోక్ష పథగాముల - చేయుటకై అవతరించితిన్ నాకేల నాలుగు చేతులున్ .. ? |
| 131. | దశకంఠుల దునుమాడ నా లెక్కకు - మిక్కుటమౌ బాహువులు గల ఆ రాక్షసుల్ లేరే ఇలన్<br>ఆత్మీయుల బ్రోచుటకు నాదగు - రూపము ఎత్తితిన్, నమ్మక నా అభయం వదులుకుంటిరే....! |
| 132. | నమ్ముము నాడా ద్వాపర అవతారమె - నెత్తిన నా చిన్ని కృష్ణుడనే !<br>నాడా ఇంద్రుడు తనకున్ నైవేద్యముల్ - నిడక ఆ పర్వతమునకున్ పూజల్ సల్పితిమంచు...! |
| 133. | అలిగి అల్పుడై ఆనందవ్రజ ప్రజలన్ - ముంచగ హోరున వానల్ పోరున గాలుల్<br>పిడుగుల్ భీకర భయోత్పాతముల్ - కల్పించగ ప్రజలు కకావికలైరి...! |
| 134. | భయంబున నన్నభయం కోర - గోవర్ధన గిరి గోటితోనెత్తి - ఆశ్రయ మిచ్చిన నే - నీ చిన్ని కృష్ణునే..! |
| 135. | నాడా రోజు మీరీనాడు మరచినన్ - నా స్మృతులన్ మీ హృదయ శృతులన్ చేసి<br>పలికించితి ఆత్మీయానురాగంబులన్ - నే మీ ఆత్మీయుడనే, అంతరాత్మను అడిగి చూడుము...! |
| 136. | మూఢ మతివై మరచిన మరచితివేమో! మన్నించి చెప్పెద మరొక్క సంఘటన<br>మరి నమ్మక, ఉంటివేని, నీ మూఢతన నెంచి - మీ మూర్ఖపు బ్రతుకుల వంకన్ కన్నెత్తి చూడన్ మరి..! |
| 137. | గాలుల్, వానల్, గాఢతరమై గాఢాంధకారంబు సేయ ఆ శిరిడిన్ చుట్టు ముట్టగన్ |

| | |
|---|---|
| | పంచ భూతములన్ శాసించి అపితిన్ - సాయి పరమాత్మనై! ఆ గోవర్ధన గిరి గోటన్ ఎత్తకన్....! |
| 138. | నే నాటి మదన మోహనునినే నుండగన్ - నా నివాసమైన మసీదు మెట్లెనన్ కదప నేర్తువే...!<br>ఆ పంచ భూతముల్, నే వేడి నిట్టూర్పిడవన్ - పరిగెత్తక పోక, నిల్చునే నాదు ముంగిటన్...! |
| 139. | జగంబులు నాదు విశ్వాసముల్తై - నాదు వాక్కుల్ ఉచ్ఛ్వాసంబుల్తై<br>నిల్పిన నిరామయున్ నిర్గుణరూపున్ - ఆది బ్రహ్మన్, అవతారమెత్తితిన్ నమ్మక యుంటివే...! |
| 140. | క్షమాగుణ సంపన్నుడ అప్పటి కిప్పటికైనన్ - నే నిప్పటి వరకున్ చేసిన తప్పులుం చెప్పితి ననుచున్<br>చింతలు మదిపెట్టక నా చెంతన్ వచ్చితివేని - నే నిత్తున్ క్షమించి క్షమాభిక్షన్..! |
| 141. | జగతి సంక్షేమంబుల్ నెంచి - నీకున్ క్షేమంబంచున్<br>సద్గుణముల నెంచిన్ నీవు - నా తనుజుడ వంచున్ చెప్పితి గీతా రహస్యములన్...! |
| 142. | చెప్పితి ననుచున్ అహంబు నిడకు - నా యందున్ ఏ అవమానము పడకు ఆత్మీయుడవై నీ యోగక్షేమంబుల్<br>కాంక్షించి - సదా ధర్మ సంవర్తుడవై ధరన్ ధర్మము నిలప నీ దరికొచ్చి, చెప్పిన సందర్భమిదిన్...! |
| 143. | సద్గురువును, సరసిజనాభున్ - తల్లిన్ తండ్రిన్, సదాతాతల సంబంధీకుడన్<br>పరమాత్మన్, నీవు ఆత్మ స్వరూపుండంచున్ - సద్బోధనల్ చేసితి నాయందు నిన్ లయించగన్...! |
| 144. | మట్టిన్ దొరికిన వజ్రంబైనన్ - మకిలంటగ స్వర్ణమున తపించగన్<br>నీ ఆత్మ పరమాత్మకు చెందినదైనన్ - పదే పదే జన్మలెత్తిన పాపరహితుండుగ చేసినన్...! |
| 145. | అపై పవిత్ర సంప్రోక్షనల్, వేద బోధిత ధర్మముల్ - ధ్యానముల్ పంచామృత పానముల్, నీ పురిటి కంపులు<br>పోగొట్ట నింపుగ దిద్దన్ — పునర్జన్మల్ లేకుండగ పునీతుల్ చేసి పురుషోత్తము చెంత జేరున్...! |
| 146. | అడుగడుము అడుగడుగున అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుండనై, అఖిలాండము నంతర్భాగముల్ -<br>అడిగడిగి అడిగి గడి గడియ చెప్పెద ఆనందమునే.... ఆ అమృత గుళికల్ ఆస్వాదించ అర్హుడవైన నాడే....! |
| 147. | అడిగెడి వాడికి చెప్పెడివాడు ఎపుడు లోకువే అంచు మీ లోకులందురే! లోకేశుడు నాకేటికి తలవంపుల్ -<br>చెప్పినన్ చేయించినన్ చెప్పి చేయించినన్ చేసి చెప్పినన్ చేతనామూర్తినై చెప్పెద....! |
| 148. | నే ఇల ఆవిర్భవించిన కారణం అరయగ - చెప్పితి ఎన్ని నీతులన్: చేంతాడునై నీ చేతికి జ్ఞానము ద్రావగ<br>ఇచ్చినన్, అడుగంటు పాతాళమున అజ్ఞానమున్, చేద బావి గాగ, చేదన్ చేతగాని చచ్చు సన్యాసులకున్ —<br>ఎంత చేంతాడిచ్చినన్ ఛేదించగ లేరు మాయన్....! |
| 149. | మహిన్ మహిషంబుల వేదంబుల చెప్పించ వచ్చున్.. మరి మారని నరులన్ మార్పించగ ఎత్తంగ వలయు<br>ఎన్నో జన్మల్ మనిషికిన్ చెప్పెద ఒక్క మాట... పశువులకున్ వేసెద ఒక దెబ్బ..<br>వ్యాఘ్రముకైనన్ అగ్నిన్ చూప భగ్గుమను అవగుణమున్...! |
| 150. | నే చెప్పన్ కొట్టక చేరి నీ చెంతన్ చింతల్ బాప - నవ చైతన్య మూర్తిన్ చేసెదనుచు చెప్పితి..ఈ గీతామృత<br>బోధనల్, రాగము కుదరని గీతములటంచున్ అజ్ఞానివై ఆస్వాదించక నుంటివేని నీ జన్మ వ్యర్థమే....! |
| 151. | దైవము ఉన్నాడంచున్ నమ్మిన భక్తులకున్ - ధర్మదర్శనమివ్వనే ఏ వేళన్ సంకల్పింతుడనే..! నా సత్ |

| | |
|---|---|
| | సంకల్పమున్ సాగక నీకు, నీ సౌఖ్యంబు లెంచుకొని అధర్మపు రీతులన్ నాదగు సంస్థానమున్ నిల్పిన<br>మీ నరులన్ లంచముల్ చూపి అన్యాయాక్రమముల్ నేర్పితిరి మీరున్ గాదే....! |
| 152. | నా ధర్మ సంస్థానమున్. నా స్వధర్మ పాలనన్ సంక్షేమ నిలయంబై వెలయు ఆ శిరిడిన్ చేరితిరే చీడ పురుగులై.! |
| 153. | పాలకుడు ధర్మ పరిపాలకుడైనన్ పాలించునది నేనైనన్ చిక్కని, చక్కని అమృత క్షీరధారలన్ —<br>పంచగ నే వచ్చినన్ పరమ నీచులై మీ నరులు, నా పాలన్ నీరున్ కలిపి విక్రయింతురే....! |
| 154. | విగ్రం వీగకుడు నా పాలు పడక పోరెక్కడికి ! నేనా ఫాలాక్షుడన్ — పాలింతునన్న మాట కట్టుంబడియె<br>పరమ నికృత్యపు చేష్టలన్ సహించితిన్....! |
| 155. | ఇహంబున్ అహంబున నర్తించినన్ - ఈ పరమాత్మన్ చేత పడక మానరే<br>పరమాత్ముని సందేశంబుల్ పరివ్రాజకులై - పాలించిన నాడే పాలింతు మిము లోక పాలకుండనై....! |
| 156. | మట్టున్ పెట్టక పోను లోక కంటకులనైనన్ మమతల పెంచినెంచి మానవతన్ పెంచి అనురాగ రాగములన్<br>అవధిన్ లేక మమతామూర్తినై, సాయిమాతనై నిల్చిన కారణంబునే నిప్పటి వరకున్ మీరు నిల్చి యుంటిరే....! |
| 157. | భజనల్ చేయ భరింతునే - నేనెంత భక్తాద్రి భంజకుడైనన్! నే లోక కల్యాణ మూర్తినై<br>అవతరించి అన్యోపదేశంబునన్ - లోక కళ్యాణమున్ చేయ చేయించన్ వచ్చితి ఇలన్...! |
| 158. | నా ఆనతిన్ అవజ్ఞతన్ ఆలించక - నా కళ్యాణములు అట్ట హాసముగ చేసినన్<br>నే ఆనందింతునే ! నా ఆనతి వికృతి చేయన్....! |
| 159. | అన్నార్తులన్, అనాధలన్ పిలిచి - పట్టెడు మెతుకులు పెట్టినన్<br>ఆనందింతు అది - నా కల్యాణమంచున్, హర్ష పులకాంకితుడనై...! |
| 160. | నా సృష్టిన్ పచ్చగ పది మంది నిల్పినన్ - పరిపాలన గావించుటే - నా పాలనోద్దేశం....! |
| 161. | వడ్డించెడి వాడు మన వాడైనన్ - అరగించ నీవా కడపటి పంక్తైనన్<br>వడ్డించువాడు లంచము మింగన్ నడ్డొంచక న్యాయమునకున్, వడ్డించిన నాలుగు పంక్తుల్ నిండునే..! |
| 162. | నా సంకల్పము సంకీర్ణం నీ అజ్ఞత వల్లన్ - కల్పించి కడు కష్టముల్ పడిన నీవే కాని నేనుం కాదే !<br>పాలించ లేదు న్యాయంబనుచున్ ఈ సాయంచున్ నాపై నేడ్వ నీ అజ్ఞతకు అలిగి వీడెద శిరిడీ ఏ నాడైనన్...! |
| 163. | అవురా ! ఆ భగవంతుడు నీ చేతి ఆట బొమ్మగ చేసి ఆడింతువా! వచ్చెద ఆ నరసింహావతారుండనై<br>నీ డొక్కన్ చించెద డోలేల భోరున ఏడ్చెదవే....! |

ॐ ॐ ॐ